క్లుప్తంగా

పది విద్యార్థులపై దృష్టి పెట్టండి



విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటున్న డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్

మాకవరపాలెం: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని యలమంచిలి డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గిడుతూరు ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేయడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందో లేదోనన్న విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ.. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఇతర తరగతుల విద్యార్థుల సామర్థ్యంపై ఆరా తీశారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



నవధాన్యాలతో వేసిన ప్రకృతి సాగు చిత్రపటాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ జయమ్మ

చీడికాడ: ప్రకృతి వ్యవసాయంతో అటు నేలకు, ఇటు రైతులకు ఆరోగ్యదాయకమని ఎంపీపీ కురచా జయమ్మ తెలిపారు. సోమవారం చీడికాడ తులసీ కళ్యాణ మండపంలో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి సాగును ప్రోత్సహిస్తుందన్నారు. ఏపీసీఎన్‌ఎఫ్ డీపీఎం లచ్చన్న మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు ముందు నవధాన్యాల సాగు వల్ల నేల సారవంతమవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయాధికారి హేమసుందర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యర్రా అప్పారావు, ఎంపీడీవో జయప్రకాష్ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

గొలుగొండ: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థినులకు ఎంపీపీ జి. మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు సోమవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ మెరుగునకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలభివృద్ధికి సీఎం పెద్దపీట



మాట్లాడుతున్న సర్పంచ్ దొమ్మంగి బోడెమ్మ

దేవరాపల్లి: గిరిజన గ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని సర్పంచ్ దొమ్మంగి బోడెమ్మ అన్నారు. సోమవారం చింతలపూడి గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఎంపీటీసీ బండి గౌరమ్మ, ఉప సర్పంచ్ గంగరాజు, పంచాయతీ సెక్రటరీ ఎల్. లింగన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేశ్వరరావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మేకలకు బొబ్బ వ్యాధి నివారణ టీకాలు

మాడుగుల: జాలంపల్లి పంచాయతీ రావిపాలెంలో సోమవారం 300 మేకలకు బొబ్బ వ్యాధి రాకుండా నివారణ టీకాలు వేశారు. పశువైద్య సహాయకులు గజాల శ్రీను, బియ్యపు చంద్ర, సర్పంచ్ దారా మల్లేశ్వరి, ఉప సర్పంచ్ బోర అప్పలనాయుడు (చిన్న) పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర చరిత్రాత్మకం

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు



రావికమతంలో కేక్ కట్ చేసి పంచుతున్న ఎంపీపీ పైల రాజు, తదితర నాయకులు



నర్సీపట్నం: పార్టీ నాయకులతో కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గణేష్



వడ్డాదిలో వైఎస్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొవ్వూరు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ కాంతమ్మ, ఎంపీపీ శ్రీనివాసరావు



చోడవరంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

నర్సీపట్నం: ప్రజా సంకల్పయాత్రను సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర లిఖించారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఈ యాత్ర పూర్తయి నాలుగేళ్లయిన సందర్భంగా వైఎస్సార్‌సీపీలో ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అబిద్ సెంటర్‌లోని దివంగత నేత డాక్టరు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంకల్పయాత్ర కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇడుపుపాయలోని రాజశేఖర్‌రెడ్డి స్మారక మందిరం నుంచి ప్రారంభించిన ప్రజాసంకల్ప యాత్ర 2019 జనవరి 9న ఇచ్ఛాపురం వద్ద ముగిసిందన్నారు. పాదయాత్రలో ప్రజల సమస్యలను చూసిన జగన్ సీఎం అయిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు తమరాన అప్పలనాయుడు, గొలుసు నర్సింహమూర్తి, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీషా బేగం, అర్జున్ వెంకట్రావు, కౌన్సిర్లు కోనేటి రామకృష్ణ, వీరమాచినేని జగదీశ్వరి, నాయకులు గుడబండి నాగేశ్వరరావు, దాడి బుజ్జి, చిటికెల కన్నబాబు, సూర్యచంద్ర, నల్లబెల్లి కృష్ణ పాల్గొన్నారు.

చోడవరం: ప్రజల కష్టాలు తెలిసిన ప్రజా నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చోడవరం ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు తెలిపారు. వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు చోడవరంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. స్థానిక కొత్తూరు జంక్షన్ వద్ద మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. వైస్ ఎంపీపీలు బైన ఈశ్వరరావు, బుద్ద గంగరాజు, పార్టీ మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, నాయకులు యర్రాదేవి, బొగ్గు శ్యామల, అల్లాడ భవానీ, దండుపాటి సన్యాశిరావు, సిద్దాబత్తుల వాసు, గూనూరు సత్తిబాబు పాల్గొన్నారు.

రోలుగుంట: ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం కొవ్వూరులో పార్టీ నాయకులతో కలసి సర్పంచ్ కాంతమ్మ మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ అప్పలనాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు రాజారావు, చందక నూకరాజు, సమరసత ఫౌండేషన్ నర్సీపట్నం డివిజన్ ఉపాధ్యక్షుడు మలసాల వెంకటరమణ పాల్గొన్నారు.

రావికమతం: సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా రావికమతంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం సంబరాలు చేసుకున్నాయి. ముందుగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ పైల రాజు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మండల ఆగ్రో అడ్వైజరీ కమిటీ చైర్మన్ కంచిపాటి జగన్నాథరావు, వైస్ ఎంపీపీ మత్స భవానీప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం పురోగాభివృద్ధి సాధిస్తుందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పూర్తయి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం వడ్డాది, బుచ్చెయ్యపేట, బంగారుమెట్ట, పేట, రాజాం తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, మాజీ వైస్ ఎంపీపీ దాడి సూరినాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు, సాయం రమేష్, ఎంపీటీసీలు గోకివాడ రాము, కోరుకొండ లీలావతి రమణ, సర్పంచ్ తమరాన శ్రీను, నాయకులు గొల్లవిల్లి సంజీవరావు, వీర్ల సురేష్, తమరాన రమణ, యెనుముల వాసు, గుమ్మిడి ప్రసాద్, బేతి వరలక్ష్మి, గుద్దేటి శ్రీను పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సందడి



తాండవ ప్రాజెక్టు వద్ద పూర్వ విద్యార్థులు

నాతవరం: తాండవ హైస్కూల్‌లో 1995–96 బ్యాచ్ పదో తరగతికి చెందిన విద్యార్థులు సోమవారం తాండవ రిజర్వాయరు వద్ద సందడి చేశారు. ఇక్కడ ఆత్మీయ కలయికలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వీరు ఆటపాటలతో సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. హైస్కూల్‌కు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని గురువులను సత్కరించుకోవాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం ప్రస్తుతం చదువుతున్న 49 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించి ఉపకరణాలు పంపిణీ చేశారు.

చేతిపంపు పనులకు భూమిపూజ

చీడికాడ: జైతవరం సమీపంలో ఈర్లి వారి కల్లాలు, బొడ్డువారి కల్లాల వద్ద రెండు చేతిపంపు పనులకు సోమవారం ఎంపీపీ కురచా జయమ్మ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ రెండు కల్లాల రైతులు తాగునీటి కోసం కిలోమీటరు దూరం వెళ్లి తెచ్చుకోవడంతో డిప్యూటీ సీఎం బూడి దృష్టికి ఉప సర్పంచ్ ఈర్లె చైతన్య తీసుకెళ్లాడు. ఈ మేరకు ఎంపీపీ నిధులు కేటాయించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

యర్రయ్య మృతి పార్టీకి తీరని లోటు



యర్రయ్య చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

మాడుగుల: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పెయ్యల యర్రయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎంపీపీ వేమవరపు రామధర్మజ అన్నారు. సోమవారం మాడుగులలో యర్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, షేక్ ఉన్నీషా, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, జేడీపేట సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి సంతాపం

మాడుగుల రూరల్: ఎం. కోడూరు వైఎస్సార్‌సీపీ నాయకుడు పడాల రామునాయుడు మృతికి పలువురు సంతాపం తెలిపారు. సోమవారం ఎం. కోడూరులో ఆయన చిత్రపటానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సతీమణి రమణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ(పెదబాబు), వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తులసీరావు కుటుంబ సభ్యులకు పరామర్శ



తులసీరావు చిత్రపటం వద్ద ఆనందబాబుతో కలిసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బుచ్చెయ్యపేట: విశాఖ డెయిరీ చైర్మన్ తులసీరావు మృతి పాడి రైతులకు తీరని లోటని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. సోమవారం యలమంచిలిలో తులసీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాడిరైతులకు పశువుల కొనుగోలు రుణాలు, పొలాలకు రహదారులు, వంతెనలు, కల్యాణ మండపాలు కట్టించిన ఘనత తులసీరావుకే దక్కుతుందన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ దొండా కన్నబాబు, మాజీ వైస్ ఎంపీపీ దాడి సూరి నాగేశ్వరరావు, నీటి సంఘం మాజీ చైర్మన్ దాడి పెద గోవింద, రైతు సంఘం నాయకులు శిరిగిరిశెట్టి చిన వెంకయ్యదొర, సయ్యపురెడ్డి సత్యనారాయణ, కుబిరెడ్డి వెంకటరావు, వీర్ల సురేష్, బూసి కోటి పాల్గొన్నారు.

మాడుగుల వారపు సంతకు సంక్రాంతి శోభ



కిక్కిరిసిన మాడుగుల వారపు సంత

మాడుగుల: సంక్రాంతి సందర్భంగా మాడుగులలో సోమవారం వారపు సంత కొనుగోలుదారులతో కిక్కిరిసి పోయింది. దేవాపురం, కక్కి, కొత్తూరు, డప్పడి, పంది గుంట, జీలికపాడు, అంటులోవ గిరిజన గ్రామాల నుంచి అరటితోపాటు కూరగాయలు, పసుపు, కందదుంపలు, రామఫలాలు, కొత్త చింత పండు, తదితర పంట ఉత్పత్తులు తీసుకొచ్చారు. సంతలో కారం, రెడీమేడ్ దుస్తులు, పండుగకు కావలసిన నేత పంచెలు, కొత్త కుండలు, సిల్వర్ పాత్రలు కొనుగోలు చేసుకున్నారు. ఏజెన్సీ నుంచి వచ్చిన గిరిజనులు అధికంగా కొత్త దుస్తులు ఏడాదికి సరిపడా కొనుగోలు చేసుకున్నారు. అన్నిరకాల వస్తువులు, కొనుగోలుతోపాటు విక్రయాలతో సోమవారం ఒక్కరోజే కోటి రూపాయల వ్యాపారం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.



మట్టి పాత్రలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

యూడైస్‌పై హెచ్‌ఎంలకు అవగాహన

రోలుగుంట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ, యూపీ, జెడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు సోమవారం మధ్యాహ్నం యూడైస్ (విద్యా వ్యవస్థ జిల్లా సంస్థాగత ప్రణాళికల) తయారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక హెచ్‌ఎం అప్పారావు ప్రారంభించి మాట్లాడారు. 2023–24 విద్యా సంవత్సరంలో పాఠశాలల అభివృద్ధి, హ్యాబిటేషన్ ప్రణాళికల తయారీపై రిసోర్స్ పర్సన్లు బుద్దిగ అప్పారావు, ఆకుల ఆనందరావు అవగాహన కల్పించారు. తరగతిల వారీగా విద్యాభివృద్ధి, ఆశించిన ఫలితాల సాధన, నూతన విద్యా విధానం, తదితర వాటిపై వివరించారు.



హెచ్‌ఎంలకు అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్లు

పోతనపూడిలో రబీ ఈ-క్రాప్ నమోదు

రూరల్: పోతనపూడి అగ్రహారంలో ఈ- క్రాప్ నమోదును సోమవారం ఏవో ఎం. వాసుదేవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో పోతనపూడి, భాగవతులు అగ్రహారం రెవెన్యూ గ్రామాల పరిధిలో 150 మంది రైతులు 110 ఎకరాల్లో అపరాలు సాగు చేస్తున్నారన్నారు. ఈ వివరాలను ఈ- క్రాప్‌లో నమోదు చేయాలని, దాని ప్రయోజనాలు గురించి రైతులకు వివరించాలని సిబ్బందికి సూచించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది గౌరినాయుడు, రైతులు పాల్గొన్నారు.



ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏవో వాసుదేవరావు

133 మందికి వైద్య పరీక్షలు

మాడుగుల/రూరల్: ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా మాడుగులలో 10 మంది గర్భిణులకు, 123 మందికి జ్వరపీడితులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మంచాన పడిన రోగులను పరిశీలించారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైద్యాధికారులు ప్రసాద్ పాత్రుడు, సురేష్ కుమార్, ఎంపీహెచ్ఈవో రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు సయ్యపురెడ్డి సత్తిబాబు, బసవా రామ పరమేష్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో స్పందనకు 31 అర్జీలు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఆర్డీవో భవానీశంకర్

నర్సీపట్నం: స్పందన కార్యక్రమంలో 31 అర్జీలు వచ్చాయని ఆర్డీవో భవానీశంకర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన స్పందనలో ఆర్డీవో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. డివిజన్ పరిధిలోని 12 మండలాల నుంచి వివిధ సమస్యలపై 31 ఫిర్యాదులు వచ్చాయి. భూసమస్యలు, సదరం సర్టిఫికెట్లు కోసం ఎక్కువగా అర్జీలు సమర్పించారు. వీటిని ఎప్పకప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఆయా శాఖల అధికారులు జవాబుదారితనంగా వ్యవహరించాలన్నారు. ఫిర్యాదుదారులను పలుమార్లు తిప్పటం వల్ల అధికారులపై నమ్మకం పోతుందన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు ఎట్టిపరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. తహసీల్దార్ వి.వి.రమణ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, సీడీపీవో మేరీ సువార్త పాల్గొన్నారు.

అభివృద్ధిని చూడలేక అయ్యన్న దుష్ప్రచారం

మాకవరపాలెం: అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల నేతలు విమర్శించారు. మండలంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో అయ్యన్న చేసిన ఆరోపణలను వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంపీపీ సత్యనారాయణ ఖండించారు. సోమవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ చేసిన అభివృద్ధితో పోల్చితే అయ్యన్న చేసింది శూన్యమన్నారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి చొరవతో అన్‌రాక్ రిఫైనరీ ఏర్పాటు చేయడం ద్వారా ఎందరికో ఉపాధి కలిగిందన్నారు. ఈ ప్రాంతాన్ని వైద్య పరంగా అభివృద్ధి చేసేందుకు 630 పడకలతో వైద్య కళాశాల మంజూరు చేస్తే, అనుమతి లేదనడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ రాజారావు, పార్టీ నేతలు భద్రాచలం, గోవిందరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యనారాయణ

కల్యాణపులోవలో రీ సర్వే ప్రారంభం

రావికమతం: చీమలపాడు పంచాయతీ శివారు కల్యాణపులోవలో సమగ్ర రీసర్వే సోమవారం ప్రారంభమైంది. సర్పంచ్ ఒంజరి గంగరాజు, ఆర్ఐ, సర్వేయర్లు భూమి పూజ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామం మొత్తం సర్వే చేస్తామని, ఆ తర్వాత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తామని, భూ సంబంధిత పత్రాలతో హాజరు కావాలని ఆర్ఐలు సతీష్, చినబ్బాయి ఈ సందర్భంగా తెలియజేశారు.

హంస వాహనంపై వెంకన్న తిరువీధి సేవలు

నక్కపల్లి : ధనుర్మాస అధ్యయనోత్సవాల్లో భాగంగా ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం నిత్యార్చనలు అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మూలవిరాట్‌కు, వేణుగోపాలస్వామికి, ఆండాళ్లమ్మ వారికి విశేష పూజలు, బాల భోగనివేదన, రాజ భోగనివేదన నిర్వహించిన అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను హంసవాహనంపైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఉంచి తిరువీది సేవలు నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు తీర్థగోష్టి నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై 23వ పాశురాన్ని విన్నపం చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు వరప్రసాద్, అర్చక స్వాములు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు పాల్గొన్నారు.



హంస వాహనంలో తిరువీధి సేవలు నిర్వహిస్తున్న దృశ్యం

గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

గడప గడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



నవరత్నాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

దేవరాపల్లి: గిరిజన గ్రామాలకు రోడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. గరిశింగి గ్రామ సచివాలయం పరిధిలోని చినగంగవరం, రేగులబంద, వేలంబయలు, సంతపాలెం, చింతలపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చినగంగవరంలో పాఠశాల భవనాన్ని పరిశీలించి నాడు–నేడులో నూతన భవనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంఈవోను ఆదేశించారు. చినగంగవరంకు రూ. 32 లక్షలతో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్ నిర్మిస్తున్నామన్నారు. రేగులపాలెంకు రూ.18 లక్షలు, చింతలపాలెంకు రూ. 15 లక్షలు, సంతపాలెంకు రూ. 20 లక్షలు, వేలంబయలుకు రూ.15 లక్షల చొప్పున మంజూరు చేశామన్నారు. ఆయా గ్రామాల్లో 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంక్‌లను నిర్మించి ప్రతీ ఇంటికి కుళాయి తాగు నీరు సరఫరా చేస్తామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. చినగంగవరం నుంచి చింతపాలెం వరకు రూ.1.51 కోట్లతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్ గూడెపు రాము, ఎంపీటీసీ కోలా గోపి, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్‌లు దాసరి సంతోష్‌కుమార్, కాటిపాం పెదనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బండారు ప్రసాదరావు, కిల్లాన శ్రీనివాసరావు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఎంఈవో సిహెచ్. రవీంద్రబాబు పాల్గొన్నారు.

నేడు మారేపల్లిలో.. మారేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మంగళవారం నిర్వహిస్తారని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు తెలిపారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం పాల్గొంటారని, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

కల్వర్టులు ఏర్పాటు చేస్తా: ఎమ్మెల్యే గణేష్

నాతవరం: స్థానిక పంచాయతీ శివారు చిన జగ్గంపేట, ఎ.కె. అగ్రహారం గ్రామాలతోపాటు ఇందిరమ్మ మోడల్ కాలనీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ మోడల్ కాలనీలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు, కల్వర్టు పనులు చేస్తామన్నారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, తహసీల్దార్ పి. కనకారావు, ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగగోపి, పార్టీ మండలాధ్యక్షుడు పైల పోతురాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీలు కె. రేణుక, చెక్కా ప్రభావతి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చెక్కా జోగిరాజు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు పాల్గొన్నారు.